## ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## సింగర్ మంగ్లీపై ఆరోపణలు అర్ధరహితం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 112 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 19 ఏప్రిల్ 2026


## రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య**

**పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు**

**ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు**

**రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు**

**జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ పరిశీలన**



**జగిత్యాల, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ మిగతా2లో...

## దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత

# నేను తీసుకుంటా...

**2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ**

**మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ వ్యతిరేకమన్నది అబద్ధమన్న రేవంత్ రెడ్డి**

**డీలిమిటేషన్ పేరుతో బీజేపీ శాశ్వతంగా అధికారంలో ఉండాలని కుట్ర చేసిందని ఆగ్రహం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు **మిగతా 2లో...**

## 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్**



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'వెల్ఫేర్ వీక్' నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం అమలు తీరుపై ఆయన శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును మిగతా2లో...



## రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్**



## పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్**

**వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన**

**పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి**

**పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన**

**అమరావతి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో **మిగతా 2లో...**

## హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

**మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన**

**టెహ్రాన్, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు **మిగతా 2లో...**



## జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధిస్తోందని జగన్ ఆరోపణ**


**జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్**

**అమరావతి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని, ప్రత్యేకంగా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే దేశద్రోహమా అని నిలదీశారు. **2లో...**



# పాత బిల్లునే అమలు చేయండి

**● మహిళా రిజర్వేషన్‌పై ప్రతిపక్షాల డిమాండ్ ● ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయం**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన ప్రతిపక్షాలు ప్రధాని మోడీకి లేఖ రాయాలని నిర్ణయించాయి. గతంలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన పాత బిల్లును అమలు చేయాలనే డిమాండ్‌కు సిద్ధమయ్యాయి. పార్లమెంటులో సీట్ల పెంపుతో సంబంధం లేకుండా తక్షణమే పాత మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కలిసి ఇప్పటికే ఇండీ కూటమిగా ఏర్పడిన విషయం విదితమే. ప్రతిపక్ష నేతలంతా కలిసి మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కేంద్ర వైఖరిని తప్పుబడుతున్నారు. కేంద్ర తప్పిదాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో అన్ని పార్టీలూ కలిసి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా పలు చోట్ల ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర వైఖరిని ఎండగట్టడంతోపాటు బిల్లును అమలులోకి తేవాలని డిమాండ్ చేయబోతున్నాయి. అలాగే, రిజర్వేషన్ బిల్లు పేరుతో బీజేపీ భారతీయ రాజకీయ చిత్రాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శిస్తున్నాయి. సీట్ల పెంపుతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లలోనే 33 శాతం మహిళా కోటా అమలు చేయాలని కోరుతున్నాయి. సీట్ల పెంపు ద్వారా రాజకీయ సమతుల్యత దెబ్బతింటుందని, రిజర్వేషన్ పాలసీ ఉద్దేశమే మారిపోతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతు న్నాయి. సభలో కొత్త రిజర్వేషన్ బిల్లు ఓడిపోవడంతో పాత బిల్లుపై పట్టుబట్టేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. లోక్‌సభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓడిపోయిన సంగతి తెలిసిందే. 2029 ఎన్నికల్లో లోక్‌సభలో మహిళా కోటా అమలుకు అనుగుణంగా, 2011 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో సీట్ల సంఖ్యను 543 నుంచి 816కు పెంచుతూ డీలిమిటేషన్ బిల్లును కూడా కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు సభలో 298 ఓట్లు అనుకూలంగా, 230 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. కావాల్సిన ఓట్ల సంఖ్య 352. దీంతో బిల్లు 54 ఓట్ల తేడాతో వీగిపోయింది. దీంతో మహిళా కోటాకు మళ్లీ అడ్డంకి ఏర్పడినట్టయ్యింది.

# విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

**విపక్షాలు భారీ మూల్యం చెల్లించుకోవడం ఖాయం మోదీ**

**మహిళలకు విపక్షాలు వ్యతిరేకం**

**బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి**

**ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి**

**కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన**

**కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు**

**13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం

మిగతా 2లో...



# మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం

- మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్
- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం

**నిడదవోలు,ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ దేవుడికే తెలియాలని వ్యాఖ్యానించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంతో మహిళా రిజర్వేషన్ల అమలు 2034కి వెళ్తుందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి వ్యతిరేకించినందుకు నిరసనగా శనివారం నిడదవోలులో ఎన్డీఏ కూటమి పక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు నిమ్మల రామ్మోహన్ నాయుడు, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలు సరిగా చేయలేరని కొందరు విమర్శిస్తున్నారని, ఆడబిడ్డలే మగవారికంటే ఎక్కువగా సంపాదిస్తున్నారంటే అది మహిళల శక్తి కాదా అని అన్నారు. తల్లికి వందనం,



స్త్రీ శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలకు చేయూతనిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, మిత్రపక్షాలు సహకరిస్తే మహిళా బిల్లు ఆమోదం పొందేది. మహిళా బిల్లును ఎందుకు ఆమోదించలేదో చెప్పాలని విపక్షాలను నిలదీస్తున్నా. 1996లో దేవెగౌడ హయాంలో బిల్లుకు కాంగ్రెస్ మద్దతిచ్చినా వాళ్లు ఒప్పుకోలేదు. ఆ తర్వాత నాలుగుసార్లు బిల్లు వచ్చినా ఆమోదం పొందకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. యూపీఏ హయాంలో రాజ్యసభలో బిల్లు ఆమోదించారు. రాజ్యసభలో భాజపా సమర్థించింది.. మరి అప్పుడు లోక్‌సభలో ఎందుకు తీసుకురాలేదు. అప్పుడే లోక్‌సభలో తీసుకువచ్చి ఉంటే ఆ క్రెడిట్ కాంగ్రెస్‌కే దక్కేది కదా అని అన్నారు. 2023లో మహిళా బిల్లు వచ్చినా.. 2026లో జనగణన జరగాల్సి ఉంది. జనగణన, డీలిమిటేషన్ తర్వాత మహిళా బిల్లుపై ముందుకెళ్లాలి. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. వాజ్‌పేయి హయాంలో 1971 జనాభా లెక్కల ప్రకారం ముందుకెళ్లారు. ప్రజలను తప్పుదోవ పట్టించి మహిళలకు రిజర్వేషన్లు దక్కకుండా చేశారు. ఇది దేశద్రోహం.. మహిళలకు చేసిన దగా, మోసమని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు.

# దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత నేను తీసుకుంటా..

**మొదటిపేజీ తరువాయి .**

మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యింది

**మొదటిపేజీ తరువాయి**

ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ - పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో



కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# రెండోవిడత రైతుభరోసా విడుదలకు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

## విపక్షాలు జీవితాంతం చింతిస్తాయి

**మొదటిపేజీ తరువాయి**

చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298-230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మ్యూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

## పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

**మొదటిపేజీ తరువాయి**

ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు. రిపోర్టులను సమీక్షించిన వైద్యులు, శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించి విజయవంతంగా పూర్తి చేశారు. వారం నుంచి పది రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న తర్వాత పవన్ కల్యాణ్ తిరిగి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని వైద్యులు తెలిపారు. అయితే, ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి గణనీయమైన సమయం పడుతుందని, దీర్ఘకాలికంగా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వివరాలను జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఒక ప్రకటనలో వెల్లడించారు.కాగా, పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించినట్టు తెలుస్తోంది.

## హర్మ్యూజ్‌పై మళ్లీ పీటముడి

**(మొదటిపేజీ తరువాయి)**

ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టులన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మ్యూజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్బందనం ఉన్నంత వరకు హర్మ్యూజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మ్యూజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

## జర్నలిస్టులు ఉగ్రవాదులా?

**(మొదటిపేజీ తరువాయి)**

ఇది జంగిల్ రాజ్ కాదా అని ఆయన ప్రశ్నించారు.సీనియర్ జర్నలిస్టులైన పూడి శ్రీహరి, కేవీఆర్‌లపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్టు జగన్ తెలిపారు. "బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పూడి శ్రీహరి చేసిన తప్పేంటి? అతనిపై అక్రమ కేసులు పెట్టి, ఇంట్లో సోదాలు చేయడానికి అతనేమైనా ఉగ్రవాదా? టెర్రరిస్టా?" అని జగన్ ప్రశ్నించారు. అదేవిధంగా, తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కేవీఆర్ ఇంట్లో లేని సమయంలో ఆయన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమని ఆరోపించారు. పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా అని నిలదీశారు.గడిచిన రెండేళ్లలో మహిళలు, బాలికలపై జరిగిన ఎన్నో దాడుల ఘటనల్లో నిందితులపై చర్యలు తీసుకోని ప్రభుత్వం, తమను ప్రశ్నించిన వారిపై మాత్రం వెంటనే కేసులు పెడుతోందని జగన్ విమర్శించారు. "మీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మహిళలపై అత్యాచారాలు, హత్యలు చేసినా వారిపై చర్యలు తీసుకోలేదు. కానీ, వాస్తవాలు మాట్లాడితే మీకు ఎందుకు అంత ఉలుకు?" అని ప్రశ్నించారు.

## 20నుంచి 26 వరకు వెల్ఫేర్ వీక్

**(మొదటిపేజీ తరువాయి)**

క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధు లను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## ఠారెత్తిస్తున్న ఎండలు..
## కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



**హైదరాబాద్,ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాష్ట్రవ్యాప్తంగా ఎండలు ఠారెత్తిస్తున్నాయి. శనివారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఉండపల్లిలో 44.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.వచ్చే మూడ్రోజుల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఆదివారం రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, సోమవారం పలు జిల్లాల్లో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడించింది.

# ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

**"చలో ఇందిరా పార్క్" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : తోటకూరి శ్రీకాంత్ గౌడ్**

**ములుగు జిల్లా మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారంలోకి నెట్టేస్తున్నాయని, ఈ పరిస్థితికి ముగింపు పలకాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద "చలో ఇందిరా పార్క్" పేరుతో భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలు నియంత్రణ లేకుండా ఫీజులు వసూలు చేయడం వల్ల సాధారణ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆయన ఆందోళన



వ్యక్తం చేశారు. చాలా కుటుంబాలు అప్పులు చేసి పిల్లలకు విద్య అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే రైట్ టు ఎడ్యుకేషన్ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి సమానమైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, పూర్తిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను అరికట్టాలని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన విద్య అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల మదన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, మెరుగు రాజు, ఎండి పాషా, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ మంగ్లీపై ఆరోపణలు అర్ధరహితం

**- అవాస్తవ ఆరోపణలు**

**బంజారా గౌరవానికి భంగం**

**- బంజారా బిడ్డ మంగ్లీకు మద్దతుగా బంజారా న్యాయవాదుల గళం**


**- సాక్ష్యాలతో ముందుకు రండి... అడ్డగోలు అసత్య ప్రచారాన్ని ఆపండి**

**- ప్రముఖ న్యాయవాది భూక్యా హరినాయక్**





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** బంజారా సమాజానికి గర్వకారణమైన ప్రముఖ గాయని మంగ్లీపై వస్తున్న ఆరోపణలు బాధాకరమని, అవి పూర్తిగా నిరాధారమని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు ప్రముఖ న్యాయవాది భూక్యా హరినాయక్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో న్యాయవాది భూక్యా హరినాయక్ మాట్లాడుతూ... కొంతమంది కావాలనే సింగర్ మంగ్లీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. "ఎవరైనా తప్పు జరిగిందని భావిస్తే, చట్టపరంగా ముందుకు రావాలని, పోలీసులకు ఫిర్యాదు చేసి సాక్ష్యాలు సమర్పించాలన్నారు. కోర్టు తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. అంతేకానీ ఆధారాలు లేకుండా మీడియా సమావేశాలు నిర్వహించి అసత్య ఆరోపణలు చేయడం రాజ్యాంగ విరుద్ధం" అని ఆయన స్పష్టం చేశారు. మంగ్లీపై వస్తున్న ఆరోపణలు ఆమె వ్యక్తిగత గౌరవాన్ని మాత్రమే కాకుండా, బంజారా సమాజపు ఆత్మగౌరవాన్నే దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రధాన నిందితులను విచారించి నిజాలు వెలికి తీయాలన్నారు. బాధితులకు న్యాయం జరగాలన్నారు. కానీ నిజ నిర్ధారణలు లేకుండా ఒకరి భవిష్యత్తును నాశనం చేసే ప్రయత్నాలు సహించబోవు అని హెచ్చరించారు. కంపెనీలో మంగ్లీకి ఎలాంటి పాత్ర ఉందో, ఆమె బోర్డు డైరెక్టర్‌గా ఉన్నారో లేదో స్పష్టత లేకుండా ఆరోపణలు చేయడం తగదని ప్రశ్నించారు. వ్యక్తిగతంగా దూషణలకు దిగడం, ఏకవచనంలో మాట్లాడడం న్యాయ వృత్తి విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన ధరావత్ వీరన్న, న్యాయవాది బాణోత్ మణిమాల తదితరులు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. "మంగ్లీ ప్రతిష్ఠను దిగజార్చేందుకు కుట్ర జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న బంజారా బిడ్డపై ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరం" అని అన్నారు. సోషల్ మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచారం చేయడం ప్రమాదకరమని, సమాజంలో విభేదాలకు దారితీస్తుందని వారు హెచ్చరించారు. "బంజారా జాతి గౌరవాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# మానసపల్లి పాఠశాల భూమి రక్షణ పెద్దమనుషుల సమక్షంలో డీఈఓ సిద్ధార్థ రెడ్డి కీలక చర్యలు!



**ములుగు జిల్లా,ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యు న్యూస్) :** ఏటూరు నాగారం: మానసపల్లి గ్రామపంచాయతీ 12వ వార్డు ప్రాథమిక పాఠశాలకు చెందిన భూమి అక్రమ ఆక్రమణ నుంచి రక్షణ పొందింది. ఈ కీలక చర్యకు నాయకత్వం వహించిన ములుగు జిల్లా డీఈఓ సిద్ధార్థ రెడ్డి మరోసారి విద్యాపై తన నిబద్ధతను చాటుకున్నారు. సుమారు 8 గుంటల విలువైన పాఠశాల స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని, పెద్దమనుషుల సమక్షంలో అధికారికంగా పాఠశాలకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా డీఈఓ



సిద్ధార్థ రెడ్డి గారి మాటలు అందరినీ ఆలోచింపజేశాయి: **"ఊరికి గుడి ఎంత అవసరమో బడి అంత అవసరం!"** విద్యాసంస్థల ఆస్తులను కాపాడటం తన ప్రాధాన్య కర్తవ్యమని స్పష్టం చేసిన ఆయన, పాఠశాలల భూములపై ఎలాంటి అక్రమాలను సహించబోమని కఠిన హెచ్చరిక జారీ చేశారు. పాఠశాల పేరుమీద బాండ్ పేపర్ తయారు చేసి, హెడ్మాస్టర్ సమ్మయ్యకు భూమిని అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎవశీ మల్లయ్య, వార్డు సభ్యురాలు కొయ్యల కృష్ణవేణి, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు. డీఈఓ తీసుకున్న ఈ ధైర్య నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,"విద్యను కాపాడే నిజమైన అధికారి



అభినందించారు. ఇలాంటి అధికారులు ఉండటం విద్యా వ్యవస్థకు బలాన్నిస్తుందని పేర్కొన్నారు.



# మేడారం ప్రమాద బాధిత బాలుడికి ప్రభుత్వ సహాయం చెక్కు అందచేత

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 18(పిసిడబ్ల్యు న్యూస్):** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరిగిన ప్రమాదంలో కాలు దెబ్బతిన్న బాలుడి కుటుంబానికి దేవాదాయ శాఖ ఆర్థిక సహాయం, ఉద్యోగ భరోసా కల్పించారు. శనివారం ములుగు జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా బాధిత బాలుడి కుటుంబానికి దేవాదాయ శాఖ తరుపున చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి ఈఓ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బాలుడిని తల్లిదండ్రులకు సమాచారం మేరకు ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి అత్యంత నాణ్యమైన వైద్యం అందించడం జరిగిందని, వైద్యానికి అయిన ప్రతి ఒక్క



రూపాయి ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించిందని తెలిపారు. బాలుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాలుడి పేరు మీదనే ఆర్థిక సహాయాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బ్యాంకులో జమ చేయడం జరిగిందని, బాలుడి తల్లికి కుటుంబ పోషణార్థం దేవాదాయ శాఖలో, మేడారం వనదేవతల సన్నిధి ప్రాంగణంలోనే అవుట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పించి నెలకు రూ. 18,000/- వేతనం అందజేయబడుతుందని పేర్కొన్నారు. బాలుడి గాయం నుంచి పూర్తిగా కోరుకున్న అనంతరం అతనికి నాణ్యమైన కృత్రిమ కాలు అమర్చడంతో పాటు, సౌకర్యార్థం ఒక స్కూటీ కూడా అందజేయడం జరుగుతుందని ఈఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధ బోయిన జగ్గారావు, బాలుడి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లిలో ఆధునిక గృహ ప్రాజెక్ట్‌కు శ్రీకారం

**● "మోజఫర్ నగర్ హౌసింగ్ సొసైటీ ఫేజ్ 1"తో అభివృద్ధికి కొత్త దిశ**




**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 18 (పీసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో ప్రతిపాదిత "మోజఫర్ నగర్ హౌసింగ్ సొసైటీ ఫేజ్ 1" గృహ నిర్మాణ ప్రాజెక్ట్ గ్రామ అభివృద్ధికి కీలక అడుగుగా నిలవనుంది. సక్రమ ప్రణాళికతో రూపొందించిన ఈ లేఅవుట్‌లో సుమారు 200 ప్లాట్లు (ప్రతి ప్లాట్ 120 గజాలు) ఉచితంగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నిర్ణయం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా పాఠశాల స్థలం, మసీదు మరియు దేవాలయం వంటి ప్రార్థనా స్థలాలు, షాపింగ్ సదుపాయాలు, ఫార్మ్ ఏరియాలు, ఓపెన్ స్పేస్‌లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనుండటం విశేషం. భవిష్యత్తులో ఇది సమగ్ర నివాస కాలనీగా అభివృద్ధి చెందే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలుతో మల్లంపల్లి ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు ప్రముఖుల సమక్షంలో ముమైత్ ఖాన్ కుమారుడు ముజాఫర్ ఖాన్‌ను సన్మానించారు. ప్రాజెక్ట్ విజయవంతం కావాలని స్థానికులు ఆశిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

# డీసీసీబీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**● ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్**



**కల్లూరు, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులకు ప్రభుత్వ మద్దతు ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో చెన్నూరు సొసైటీ ఆధ్వర్యంలో డీసీసీబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పంటలను మధ్యవర్తుల ద్వారా కాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి న్యాయమైన ధరలు పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ మద్దతు ధరలను అమలు చేస్తున్నదని, ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ సీఈఓ మోరుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేము కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరపల్లి నాగమణి, శ్రీనివాస్, ఉప సర్పంచ్ దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏఈఓ పవన్ తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, మద్దినేని శ్రీనివాసరావు, లోకేశ్వరరావు, గోపాల్‌రావు, ఏపూరి సాంబశివరావు, బీరవల్లి దిద్దాలు, ఏనుగు సత్యంబాబు, సొసైటీ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన

**● వియం బంజరలో అరైవ్ అలైవ్ కార్యక్రమం:**

**కల్లూరు రూరల్ సిఐ ముత్తు లింగం**




**పెనుబల్లి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కల్లూరు రూరల్ సీఐ ముత్తు లింగం అన్నారు. శనివారం వియం బంజర సెంటర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ముత్తు లింగం మాట్లాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చామని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణాలను రక్షించే ముఖ్యమైన భద్రతా చర్య అని వివరించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, సిగ్నల్ జంపింగ్ వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ప్రజలు బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. పోలీస్ శాఖ చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమాలను స్థానికులు అభినందించారు. ముఖ్యంగా ఎస్సై వెంకటేష్ సేవలను ప్రశంసిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# బందెల దొడ్డి పునరుద్ధరణ ప్రజలకు ఉపయుక్తంగా మారిన 10వ వార్డు సౌకర్యం





**ఏటూరునాగారం:ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 10వ వార్డులో చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురై ఉపయోగం లేకుండా ఉన్న బందెల దొడ్డి స్థానిక ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితిని గమనించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య సూచనలతో, 10వ వార్డ్ మెంబర్ గంప సాయికిరణ్ పర్యవేక్షణలో వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పాడైపోయిన గోడలను బలపరచడం, లోపలి భాగాన్ని శుభ్రపరచడం, అవసరమైన చోట కొత్త నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు తీసుకున్నారు. పనులు వేగంగా పూర్తి కావడంతో బందెల దొడ్డి మళ్లీ వినియోగానికి సిద్ధమైంది. ప్రస్తుతం ఈ ప్రదేశం శుభ్రంగా, సక్రమంగా ఉండటంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారింది. గ్రామ అభివృద్ధి పట్ల ఉన్న బాధ్యతను చాటుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన స్థానిక నాయకత్వం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

## జిల్లా అధికారిణి చేతుల మీదుగా ల్యాప్‌టాప్ స్వీకరించిన వినయ్ అభినందనల వెల్లువ



**ఖమ్మం, ప్రతినిధి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లా అధికారిణి విజేత మేడం గారి చేతుల మీదుగా ల్యాప్‌టాప్ అందుకున్న వినయ్‌కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ సాధించిన ఈ విజయాన్ని కుటుంబ సభ్యులు, మిత్రులు ఆనందంతో స్వాగతించారు.ఈ ల్యాప్‌టాప్ వినయ్ విద్యాభివృద్ధికి, భవిష్యత్ లక్ష్యాల సాధనకు ఒక మంచి ప్రారంభంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని మరింత ప్రతిభ కనబరుస్తూ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.వినయ్ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

## డీసీఎంఎస్ ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్




**కల్లూరు, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంను ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని రైతులు పండించిన ధాన్యమును కేంద్రాలలో అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు ధాన్యం ను అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేము కృష్ణ, ఉప సర్పంచ్ దేవరపల్లి వెంకటేశ్వరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, దేవరపల్లి నాగమణి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టురి రామారావు, మద్దినేని గోపయ్య దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసరావు, మట్టూరి వెంకటేశ్వరరావు, చావా మోహన్ రావు, మానుకొండ చంద్రం , దేవరపల్లి మంగపతి తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, డిసిఎంఎస్ మేనేజర్ , ఏఈఓ పవన్, రైతులు పాల్గొన్నారు.

## నారీశక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ కళాశాలలో సంతక స్వీకరణ



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నారీశక్తి వందన్ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో సంతక స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.మహిళా సాధి కారతకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినుల నుంచి సంతకాలు సేకరించారు. మహిళలకు గౌరవం, సమాన హక్కులు కల్పించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్, భూక్య సుధీర్ రాథోడ్, మమన్ యాదవ్, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడెంలో చలివేంద్రంను ప్రారంభించిన సీరోల్ ఎస్సై



**సీరోల్ ఏప్రిల్ 18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం ఉప్పరగూడెం గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్ పాలక మండలి అధ్యక్షతనతో సీరోలు ఎస్ ఐ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు.పాల్గొన్న గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు. ఈ వేసవిలో ప్రజల దాహర్తి తీర్చే ఈ మంచి ఆలోచనకి గ్రామ ప్రజలు సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఎస్ఐ కు అభినందనలు తెలిపారు.

## గౌడ్‌ల జనాభాను తక్కువ చూపించిన లెక్కలపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలి

- గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్




**గంగాధర ఏప్రిల్ 18 (పీసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో గౌడ కులస్థుల జనాభాను తక్కువ చూపించడంపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులోని గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధానం సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో పల్లెలల్లో ప్రతి గ్రామంలో గౌడ్ లు అత్యధిక సంఖ్యలో ఉంటారు. గౌడ కులస్థులు లేని గ్రామం దాదాపు ఉండదు. అన్ని కులాలతో గౌడ కులం సమ ఉజ్జిగా ఉంటు అన్ని కులాలతో మమేకంగా ఉండటంతో పాటు మంచి ఉన్నత స్వభావంతో గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ ఉంటారు. రాజకీయంగా ఎన్నికల్లో పోటి చేసే ప్రతి పార్టీ అభ్యర్థులు గౌడ కులస్థుల మద్దతు కోరుతారు. బీసి కులాలలో అగ్రకులంగా గౌడ కులం ఉంటుంది. రాజకీయంగా సామాజికంగా ఎదుగుతూ అగ్రకులాలతో అన్ని రంగాలలో పోటీ పడుతూ ప్రత్యేక హోదాను పొందుతున్న కులం గౌడ కులమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి గౌడ కులం ఎంతో శ్రమించిందని అన్నారు. గ్రామాల్లోని కల్లు మండువాల వద్దకు రాజకీయ నాయకులు పోయి ఓట్లు అభ్యర్థించి వారి మద్దతుతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమగ్ర సర్వేలో కులగణనలో గౌడ కులాన్ని 16,30,187 గా 4.6% శాతంగా మాత్రమే చూపించి తప్పుడు లెక్కలు తెలిపారని అన్నారు. ఈ తప్పుడు సర్వేను అన్ని రాజకీయ పార్టీల గౌడ నాయకులు, గౌడ కుల సంఘాల నాయకులు, గౌడ ఉద్యోగులు, గౌడ విధ్యార్థులు, గౌడ కులస్తులు అందరు ముక్త కంఠంతో ప్రశ్నించి వ్యతిరేకించి సమగ్ర సర్వేను సక్రమంగా చేసి సవరించి సరియైన లెక్కలు చూపించాలని డిమాండ్ చేయాలని కోరారు. గౌడ కులం ఎదగకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు.అన్ని కులాలలో గౌడ కులాన్ని తక్కువ చేసి చూపించడం చూస్తుంటే గౌడ కులస్థులు చేతులు ముడుచుకొని కూర్చోరని ఐక్యతతో పోరాడుతారని హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చడం చాలా దుర్మార్గం

**బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే క్షమాపణ చెప్పాలి : మొర్రి రాజు యాదవ్**




**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని దేశ విభజనతో పోల్చుతూ వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యువ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాల మీద రాలేదని, ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోల్చడం మూర్ఖత్వమని, ఇది తెలంగాణ ప్రజలను మరియు తెలంగాణ ఉద్యమాన్ని అవమానించడమేనని తీవ్రంగా ఖండించారు.తెలంగాణ అస్తిత్వంపై గౌరవం లేకుండా మాట్లాడడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఎవరి బిక్షతో రాలేదని, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు మరియు తెలంగాణ ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందని గుర్తుంచుకోవాలని తెలిపారు.నిండు సభలో తెలంగాణను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసినప్పటికీ అక్కడే ఉన్న బీజేపీ ఎంపీలు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రాంత ప్రజల తరపున మాట్లాడాల్సిన నాయకులు మౌనంగా ఉండటం ఆశ్చర్యకరమని విమర్శించారు.తెలంగాణ ప్రాంతాన్ని అవమానించే వారిని ఎవరినైనా తెలంగాణ ప్రజలు క్షమించరని, ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మొర్రి రాజు యాదవ్ హెచ్చరించారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన నాయకుడు పువ్వాడ

- పువ్వాడ అజయ్ కుమార్‌కు యువ నాయకుడు ఉదయ్ సామినేని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కారంకోసం కృషిచేసే నాయకత్వం అరుదుగా కనిపించే ఈ కాలంలో, సేవా తపనతో ముందుకు సాగుతూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని యువజన విభాగం నాయకుడు ఉదయ్ సామినేని శనివారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉదయ్ సామినేని మాట్లాడుతూ.. అజయ్ అన్న కేవలం రాజకీయ నాయకుడే కాకుండా, ప్రజలకు అండగా నిలిచే కుటుంబ సభ్యుడిలా భావించే వ్యక్తి అని అన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆశల దీప్తిగా, వారి జీవితాల్లో వెలుగులు నింపే నాయకుడిగా ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.కష్టకాలాల్లో ప్రజలకు తోడుగా నిలుస్తూ, వారి సమస్యలను నేరుగా విని పరిష్కరించే మానవీయత అజయ్ అన్నను ప్రత్యేకంగా నిలబెడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధిని తన లక్ష్యంగా తీసుకుని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని అన్నారు.ఇలాంటి సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న అజయ్ అన్న మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆశయాలను యువత తమ జీవన విధానంగా తీసుకోవాలని ఉదయ్ పిలుపునిచ్చారు. అలాగే అజయ్ అన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన సేవాస్ఫూర్తిని సమాజంలో మరింత విస్తరించాలన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు వడదెబ్బ నుండి ఉపశమనం కొరకు మజ్జిగ పంపిణీ


- సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ ఉద్యోగుల వేసవిలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అని అన్నారు. వేసవిలో ఉద్యోగులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సంస్థ ఉద్యోగులందరికీ మజ్జిగ పంపిణీ చేస్తుందని ఆయన అన్నారు. వేసవి మొత్తం ప్రతిరోజు ఉదయం 11 గంటలకల్లా ఉద్యోగులకు పంపిణీ చేసేందుకు మజ్జిగ సిద్ధంగా ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడదెబ్బ నుండి ఉపశమనం పొందాలని డిపో మేనేజర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, టి ఐ త్రీ జాకబ్, కాంతారావు, ఏ డి సి లు విజయ్ కుమార్, వెంకటయ్య, రమేష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ చేతుల మీదుగా అందజేత**





**కల్లూరు, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర గ్రామమునకు చెందిన బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రిలీఫ్ చెక్‌ను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సూచనల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోకల కోటేశ్వరరావుకు వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సమక్షంలో చెక్‌ను అందజేశారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పోలోజు హరికృష్ణకు కూడా సీఎం రిలీఫ్ చెక్‌ను చైర్మన్ మోహన్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తుందని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల నమ్మకాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, నాయకులు క్రిష్ణం శెట్టి కొండలు, శీలం కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, భూక్యా శివ నాయక్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, లాల్ సింగ్, యువ నాయకులు రవికుమార్, పసుపులేటి శ్రీను, పోలోజు పుల్లచారి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రాణానికి ముప్పు

- సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దు
- వేంసూర్‌లో అవగాహన కార్యక్రమం: వేంసూర్ ఎస్ఐ కవిత



**వేంసూర్, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అతివేగం ప్రాణాలకు ముప్పు అని వేంసూర్ ఎస్సై కవిత హెచ్చరించారు. శనివారం వేంసూర్ సెంటర్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, అపోజిట్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మజ్జిగ దాతగా నిలిచిన కౌన్సిలర్ రేష్మా ఇంతియాజ్






**కల్లూరు, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ కల్లూరు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రేష్మా ఇంతియాజ్ దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం కల్లూరు బస్టాండ్‌లో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.వడదెబ్బ నుంచి ఉపశమనం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. మండుతున్న ఎండలో ప్రయాణిస్తున్న వారితో పాటు విధుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బందికి చల్లని మజ్జిగ అందించడం ద్వారా కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులు, స్థానికులు కౌన్సిలర్ సేవా భావాన్ని కొనియాడారు. ప్రజల పట్ల మమకారం, సేవా గుణం ఉన్న నాయకత్వానికి ఇది నిదర్శనమని అభిప్రాయపడ్డారు.రేష్మా ఇంతియాజ్ దంపతుల సేవను టీం సత్తుపల్లి సభ్యులు, ప్రయాణికులు, కల్లూరు ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నాం

**• ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**

**కల్లూరు, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వ పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. అర్హులందరికీ నేరుగా ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని పేర్కొన్నారు. శనివారంసత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరులో రైతు వేదిక నందు మండలంనకు చెందిన కళ్యాణ్ లక్ష్మి 89 మంది లబ్ధిదారులు ఎస్సీ 22, ఎస్టి 8, ఈ బీసీ 28, బిసి 26, షాదీముబారక్ 3 లబ్ధిదారులకు 89,10,324 రూపాయలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అందజేశారు. మండలంకు చెందిన 67 మంది లబ్ధిదారులకు గాను 20,54,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తల్లాడ, మండలంలో కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. తల్లాడ పట్టణం నందు ఎంపీడీఓ కార్యాలయంలో తల్లాడ మండలం కు చెందిన కళ్యాణలక్ష్మి 48 మంది లబ్ధిదారులు ఎస్సీ 7, ఎస్టి 19, బిసి 9, ఇబీసీ 12, షాదీముబారక్ 1 మొత్తం 48 మంది లబ్ధిదారులకు 48,05,568 రూపాయలు విలువ గల చెక్కులు అందించడం జరిగిందని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తెలిపారు. తల్లాడ మండలం కు చెందిన 81 మంది లబ్ధిదారులకు 20,95,500 రూపాయలు విలువ గల చెక్కులు అందించినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వార్డ్ మెంబర్ల శిక్షణ కార్యక్రమం రైతువేదిక లో శిక్షణ కార్యక్రమం పూర్తి అయినా సందర్భంగా వార్డు నెంబర్ లకు శిక్షణ సర్టిఫికెట్స్, షిల్డ్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఏఎంసి చైర్మన్ భాగం నీరజ






ప్రభాకర్, కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు ఎంపీడీఓ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, సిడిసి చైర్మన్ కాష్టాల నరేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, ఖమ్మంపాటి రాధా వీరస్వామి, బీరవల్లి మాధవ్, జిల్లెళ్ల స్వాతి భాస్కర్ రెడ్డి, యాస నాగమణి శ్రీకాంత్, భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, పెద్ద బోయిన లక్ష్మీనరసింహారావు, కిష్టంశెట్టి లక్ష్మీ కొండల్, మాజీ వార్డు సభ్యులు బైర్ల కాంతారావు, మట్ట రామకృష్ణ, పోట్రూ అర్జున్ రావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద బోయిన శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, లాల్ సింగ్, యువ నాయకులు మాజీ సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాలరావు, తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, అన్నారుగూడెం గ్రామం చెందిన యువ నాయకులు కే వెంకటేశ్వ ర్లు,(కె.వి) అధికారులు,సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పమ్మి రవి కి "దళితరత్న" గౌరవం


**- అంబేద్కర్ ఆశయాల జ్యోతి వెలిగిస్తున్న సేవకుడు**

**- 135వ జయంతి వేడుకల్లో బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో రవీంద్రభారతిలో ఘన సత్కారం**

**- ఈ అవార్డు బాధ్యతను పెంచింది, "బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం కొనసాగుతుంది"**

**- బహుజన యుద్ధనౌక పమ్మి రవి**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సమాజంలోని అణగారిన వర్గాల కోసం నిస్వార్థంగా పోరాడుతూ, వారి జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన 'పమ్మి రవి'కు ప్రతిష్టాత్మక "దళిత రత్న" అవార్డు ప్రదానం చేశారు. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చైర్మన్ సుదర్శన్, కో-కన్వీనర్ శివకుమార్ అధ్యక్షత వహించగా, కమిటీ సభ్యులు, ప్రముఖ నాయకులు పాల్గొని ప్రముఖ గాయకులు పమ్మి రవికి అవార్డును అందజేశారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ గౌరవం ప్రదానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పమ్మి రవి సేవలు కేవలం కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ప్రజల్లో అవగాహన పెంచడం, వారి హక్కుల కోసం న్యాయపరంగా పోరాటం చేయడం వరకు విస్తరించినట్లు పలువురు నాయకులు ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చురుకైన పాత్ర పోషిస్తూ, "తెలంగాణ ధూంధాం" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపిన గాయకులు ఆయన, తన స్వగ్రామం "పమ్మి" పేరునే ఇంటిపేరుగా స్వీకరించుకుని ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఎల్.ఎల్.బి పూర్తిచేసి, న్యాయపరమైన అవగాహనతో సామాజిక సేవను మరింత బలోపేతం చేస్తున్నారు. ఈ సందర్భంగా పమ్మి రవి భావోద్వేగంగా మాట్లాడుతూ... తనపై



ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. "ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను నా జీవన మార్గంగా తీసుకుని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మరింత దూకుడుగా పోరాటం కొనసాగిస్తాను" అని స్పష్టం చేశారు. అతని మాటల్లో స్పష్టమైన నిబద్ధత, కళ్లలో కనిపించిన ఆత్మవిశ్వాసం, సమాజం పట్ల ఉన్న బాధ్యత ఇవన్నీ కలిపి పమ్మి రవిని ఒక సాధారణ కార్యకర్తగా కాకుండా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలబెడుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే సేవామార్గంలో ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

# హెచ్.ఆర్. మోహన్ నేతృత్వంలో దళిత రత్నుల ఘన సన్మానం



**నాచారం వేదికగా సామాజిక సేవకులకు గౌరవ కిరీటం**

**నాచారం సభలో సేవా స్ఫూర్తికి శిరోమానులు భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు**

**దళిత రత్నుల సేవలకు ఘన గౌరవం సమాజానికి మార్గదర్శకులుగా నిలిచిన పురస్కార గ్రహీతలు**



**ఉప్పల్,ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మాన కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. నాచారం లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.తెలంగాణలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు కొరిపాక అంజి మాదిగ, జర్నలిస్టులు ఇడపాక సురేష్, ఎల్ల సంతోష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు రమేష్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మనోహర్, విజయ్, కార్మిక సంఘ నాయకులు రమేష్ తదితరులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని హెచ్.ఆర్. మోహన్ సమర్థవంతంగా నిర్వహించగా, వి.ఎస్. ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జి. కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతన కంటి రాజు, మహేష్ యాదవ్, మామిడాల రాజిరెడ్డి, బాలరాజు, గద్ద క్రాంతి కిషోర్, శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లెపల్లి నరేష్, చిలక నరేష్, సేవాదళ్ నాయకులు ఎండి ఫస్యుద్దీన్, మహిళా నాయకురాలు పూర్ణిమ, యువ నాయకులు మునీర్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెచ్.ఆర్. మోహన్ మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతలు సమాజానికి మార్గదర్శకులని, అణగారిన వర్గాల అభ్యున్నతికి వారు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దళిత రత్న అవార్డు గ్రహీతల సేవలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయని ప్రశంసించారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ, ఈ అవార్డులు దళిత సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని, విద్య, ఐక్యత ద్వారా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.దళిత రత్న అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ, ఈ గౌరవం తమపై మరింత బాధ్యతను మోపిందని, సమాజ సేవలో మరింత కృషి చేస్తామని తెలిపారు. నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, అంబేద్కర్ ఆశయాలను జీవితాంతం కొనసాగిస్తామని పేర్కొన్నారు.అలాగే సామాజిక సేవకులు లద్ద మల్లికార్జున్, సుధాకర్, ఎండి సాదిక్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం నాచారం డివిజన్‌లో సామాజిక ఐక్యతను మరింత బలపరిచేలా విజయవంతంగా ముగిసింది.

# యువత రాజకీయాల్లోకి రావాలి: కల్వకుంట్ల కవిత

**• రాక్షస పాలన అంతం కావాలి...**

**• ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి...**

**• ప్రజల అండగా ఎప్పుడు మేముంటాం**




**హైదరాబాద్ ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హరిబోలి డివిజన్ యువ నాయకుడు సోను రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో హరి బోలీ డివిజన్ నాయకులు కృష్ణ సాగర్ పోతరాజు తన అనుచరులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని, ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీన నూతన పార్టీ ఆవిష్కరణ సందర్భంగా గోడ పత్రికను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, దొంగ మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కారుకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్,కళ్యాణ్, మల్లికార్జున,అరున్,శ్రీకర్ రాజు,ఓంకార్,అనిల్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగునీటి పారదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**• మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నగరంలో జరుగుతున్న భూగర్భ మురుగునీటి పారుదల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖమ్మం నగరంలోని అల్లిపురం రోడ్డు, లకారం ట్యాంక్ బండ్ పరిసరాలు, సి.ఆర్.జి టవర్స్ ప్రాంతాల్లో పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రధాన రహదారులపై జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు.

# ఆదోని పట్టణంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.....

**• ఫీజులు కట్టలేదని విద్యార్థులపై మానసిక ఒత్తిడికి గురి చేయడం.మంచి పద్ధతి కాదు: ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు...**

**ఆదోని ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆదోని పట్టణంలో ఆల్ఫా పాఠశాలలో ఫీజు కట్టలేదని విద్యార్థులను ఇంటికి పంపించిన. ప్రైవేట్.యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి శనివారంరోజు సీఐటీయూ.కార్యాలయంలో ముఖ్య నాయకుల సమేశంలో. ఏ స్ ఏ ఫ్ఐ. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులను ఫీజులు కట్టలేదని మానసిక ఒత్తిడి గురి చేస్తూ విద్యార్థులను అందరి ముందు అవమానించిన పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు చిన్న మొత్తంలో బకాయిలు ఉన్నా కఠినంగా వ్యవహరించడం దుర్మార్గం చర్య విద్యా సంస్థలు వ్యాపార ధోరణి వీడాలని వారు డిమాండ్ చేశారు.

# 21 నుంచి శ్రీ ఆదిశంకరాచార్యుల రథయాత్ర : తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభం

**హైదరాబాద్,ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ ఆదిశంకరాచార్యుల వైభవాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో మహత్తర రథయాత్ర ప్రారంభం కానుంది. ఈ రథయాత్ర రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలను సందర్శిస్తూ సనాతన ధర్మ సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా వ్యాప్తి చేయనుంది.ఈ యాత్రను ఈ నెల 21వ తేదీన తాడబండ అంజనేయస్వామి దేవాలయంలో ఘనంగా ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ & ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ యాత్రను ప్రారంభించనున్నారు. శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ గ వేద స్వస్తితో ఈ కార్యక్రమం ఆరంభమవుతుంది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద్ హరి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు, శ్రీ వేదభారతి ట్రస్టీ డాక్టర్ రేమల్లా అవధానులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ







ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ సహకారంతో ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్రలో భాగంగా:ప్రతి గ్రామంలో శ్రీ శంకర జయంతోత్సవాలు నిర్వహించడంశంకరాచార్యుల జీవిత చరిత్ర, స్తోత్రాలు, ముఖ్య శ్లోకాలతో కూడిన పుస్తకాలను సుమారు 1 లక్ష మంది విద్యార్థులకు పంపిణీ చేయడంసుమారు 500 హైస్కూల్‌లలో ఈ పుస్తకాల పంపిణీ108 శ్రీ శంకర విగ్రహాలను దేవాలయాలకు అందజేయడంవేద సభలు, శాస్త్ర సభలు, సంస్కృత తరగతులు, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడంవంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రజలు ఈ యాత్రను విజయవంతం చేయాలని, ఆదిశంకరాచార్యుల తత్త్వాలను, జీవన విధానాన్ని, సనాతన ధర్మ సందేశాన్ని గ్రామ గ్రామానికి చేర్చాలని "భారతీయం" సంస్థ నిర్వాహకులు సత్యవాణి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శ్రీ ఆదిశంకరాచార్యుల రథయాత్రకు సంబంధించిన వెబ్‌సైట్ మరియు పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ప్రజ్ఞ భారతీయ సంస్థ నిర్వాహకులు కిష్టప్రసాద్, జీబీఎస్ శర్మ, సప్తపర్ణి ఫౌండేషన్ నిర్వాహకులు ప్రకాష్, 108 టీవీ చైర్మన్ జీ. నవీన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ బ్రహ్మాండభేరి గోపరాజు పాల్గొన్నారు.

# 20 నుంచి 26 వరకు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు
- ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సిఎస్





**పెద్దపల్లి ,ఏప్రిల్- 18 (పిసి డబ్ల్యూన్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక గొప్ప తరం వెళ్ళిపోతోంది?.

**- ఏనాటికైనా వెళ్లాల్సిందే, వెళ్లి వస్తాం అంటున్నారు తిరిగి రాకుండా పోతున్నారు?.**

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 18(పీసిడబ్ల్యూ న్యూస్):** ఒకరికొకరు పలకరించుకుంటూ ఆప్యాయంగా సంతోషంతో, కల్మేడిగా ఉంటూ గొప్పగా బతికిన వాళ్లందరూ ఒక్కొక్కరుగా గ్రామాలను విడి వెళుతున్నారు. అసలు బంధుత్వాల కన్నా గ్రామాలలో ఉండే బంధుత్వమే ఎంతో మిన్నగా ఆప్యాయ పలకరింపులతో కోపం లేకుండా ఉండే జీవితాలు ఒక్కొక్కరిగా మాయమైపోతున్నారు. అన్న, తమ్ముడు, బావ, మామ, అక్క,తాత, ఇలా ఒక ఆప్యాయంగా పలకరించుకునే పలుకులు ఆనాటి తరం వాళ్లకి అయ్యేది. నేటి తరంలో ఉరుకులు, పరుగులు ఎవరికి ఎవరో తెలియని పరిస్థితి దూర ప్రాంతాలలో ఉద్యోగాలు పండుగలు వచ్చే సమయంలోనే పలకరింపులు జరుగుతున్న నేటి తరం. గ్రామాలలో గొప్పగా బతికిన వారు ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది. అన్నం తినే ముందు ఇతరుల ఆకలి'ని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. నేను అనకుండా –మనం అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా,జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, ఆకాశంలో చుక్కలను చూసి సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తనకున్న జ్ఞానాన్ని నలుగురికి పంచుతూ ఒక్కొక్కరికి చేదోడు వాదోడుగా ఉండే తరం. ఎక్కాలు రాకున్నా అతి సులువుగా లెక్కలు చేసి కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం. దూరంగా ఉన్న వారిని కేకలతో పిలుచుకుంటూ మొబైల్ ఫోన్ లు లేకున్నా, స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. వీధి నాటకాలు,తోలుబొమ్మల ఆటలు, బుర్రకథలు, గంగిరెద్దుల విన్యాసాలు, టీవీ లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. తాటాకుల విసన కర్రలు, ఏసీలో, కూలర్లు లేకున్నాఆరుబయట హాయిగా నిద్రించిన తరం. బహుదూరపు బాటసారికి



దాహం వేస్తే వాగులలో చిలిమలు తోడుకొని దాహాన్ని తీర్చుకునే రోజులు,మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇంట్లోనే తయారు చేసుకునే తినుబండారాలు, అడవులలో దొరికే పండ్లు,పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం.రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం.ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. ఆ రోజుల్లో బస్సులు లేక కాలినడకన కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం.క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి



స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే, వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం.సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు, తెలుపు సినిమాలు చూసిన తరం.ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పని మనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం.ఉమ్మడి కుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం.భేదాభిప్రాయాలున్నా, అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం.ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం.రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. నాటు వైద్యం, ఆయుర్వేదంతో కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. కరెంటు లేని రోజుల్లో, బడిలో పాఠాలు నేర్చుకొని పరీక్షలు రాసేందుకు లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం.ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం.త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా, సోదరభావంతో బతికిన తరం.అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే..?. భవిష్యత్తు అంధకారమే..! ఇది కవిత్వం కాదు నాటి తరాల నిజాలు. జరుగుతున్న కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాసుకున్న తొలి పలుకులు. పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ తిరున హరి మనోహర స్వామి. ఇందులో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**బేతంచెర్ల ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతినెల మూడవ శనివారం నిర్వహించబడే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, జలం- జీవం (మంత్లీ థీమ్ ) కార్యక్రమాన్ని పురస్కరించుకొని, నగర పంచాయతీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీగా వెళ్లడం జరిగినది.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ డి. హరి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, నీటి సంరక్షణ, పరిశుభ్రత పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించి వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అనంతరం సాయి ధరణిలో ఉన్నటు వంటి సంపు దగ్గర జలదారకి పూజలు చేసి హారతులు ఇవ్వడం జరిగినది.డిప్యూటీ తహాసిల్దార్ మారుతి MEO సోమశేఖర్ , MEO- 2 అబ్రహం గారు,ICDS సూపర్వై జర్లు, వార్డు కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, బ్యాంక్ మేనేజర్లు అంగన్వాడీ వర్కర్లు ఆశ వర్కర్లు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా సమాజంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావం పెంపొందుతుందని కమిషనర్ హరిప్రసాద్ గారు తెలిపారు.

# సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

**- ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమెరికా, ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై జరుపుతున్న యుద్ధం కేవలం రెండు దేశాల మధ్య జరిగే ఘర్షణ కాదని, ఇది పెట్టుబడిదారీ విధానం యొక్క అనివార్య ఫలితమని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం స్పష్టం చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ అధ్యక్షతన 'మారుతున్న ప్రపంచం - సోషలిజం ప్రాధాన్యత' అనే సెమినార్ లో అందె సత్యం మాట్లాడుతూ.. యుద్ధాలు ప్రధానంగా లాభాల కోసం, మార్కెట్ల కోసం, వనరుల కోసం జరుగుతాయని, సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ దేశాలు కొత్త మార్కెట్లు, చౌకైన ముడి పదార్థాలు, పెట్టుబడికి అనుకూలమైన ప్రాంతాల కోసం పోరాడతాయన్నారు. దేశీయంగా ఉన్న తీవ్రమైన వర్గ వైరుధ్యాలు,




ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగ సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి పాలకవర్గాలు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపిస్తాయన్నారు. యుద్ధాల వల్ల ఆయుధాల తయారీ కంపెనీలు భారీ లాభాలను పొందుతాయని ఈ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తారని చెప్పారు. యుద్ధోన్మాదం కార్మికవర్గ అంతర్జాతీయవాదాన్ని దెబ్బతీస్తున్నదని, కార్మికులు తమ సొంత దేశ పాలకుల వెనుక నిలబడేలా చేసి, వారి వర్గ శత్రువును






గుర్తించకుండా అడ్డుకుంటుందన్నారు. నేడు సోషలిస్టు దేశాలు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా చర్చలు,దౌత్యం మరియు శాంతియుత సహజీవనాన్ని సమర్థిస్తున్నాయన్నారు. యుద్ధాలు దేశభక్తి వల్లనో, జాతీయ గౌరవం వల్లనో రావని పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల రేటు పడిపోయినప్పుడు, కొత్త మార్కెట్లు, చౌకైన ముడి పదార్థాలు, శ్రమశక్తిని దోచుకోవడానికి,పెట్టుబడిని పెట్టుబడిగా మార్చడానికి మాత్రమే సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలకు దిగుతాయన్నారు. అనంతరం జిల్లా రాజకీయ విద్యా విభాగం సభ్యులు బోడపట్ల రవీందర్ తెలుగులో అనువదించిన భగత్ సింగ్ ఒక సమగ్ర అవగాహన అనే ఒక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ ఆవిష్కరణలో సిపియం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి లాభాలు పొందే సామ్రాజ్యవాద ధోరణిని భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారని, మతం పేరుతో ప్రజలను విభజించడాన్ని, మతోన్మాదాన్ని ఆయన ఖండించారని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సమానత్వం, కుల, మత రహిత సమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బుగ్గవీటి సరళ, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, రాజకీయ విద్యా విభాగం సభ్యులు మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్... టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి

**టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు.. బాలస్టి రమేష్..**



**కురవి ఏప్రిల్18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయిలో ఈనెల 30వ తేదీన నిర్వహించే రాష్ట్ర విద్యా సదస్సుకు సంబంధించిన పోస్టర్లు మరియు కరపత్రికలను స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ కురవి ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎంపిడిఓ వీరబాబు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలతో ప్రజల, ఉపాధ్యాయుల వైపు నిలబడి పనిచేస్తున్నది. హక్కులకై కలబడు, బాధ్యతలకు నిలబడు అను సంఘ నినాదం కు కట్టుబడి విద్యారంగ,సామాజిక సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గంగా సదస్సులు, సమావేశాలు, సెమినార్లు, ధర్నాలు, నిరసన ప్రదర్శన, ర్యాలీలు నిర్వహిస్తున్నది. సమాజంలో విద్య లో అసమానతలు తొలగి దేశ సమగ్రాభివృద్ధి జరగాలంటే నైబెర్ హుడ్, కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలనే ప్రధానమైన ఆశయంతో టిపిటిఎఫ్ ముందుకు వెళుతున్నది. ప్రజలందరికీ నాణ్యమైన విద్య ఉచితంగా, సమానంగా అందించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తింపజేయడం కోసం, విద్యను కామన్ హక్కుగా పొందడం కోసం, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఐక్య ఉద్యమాన్ని నిర్మాణం చేయడం అవసరం అని భావిస్తుంది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020ని పార్లమెంటరీలో ఆమోదించి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో దీనికి అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుంది.గత శతాబ్ద కాలంగా ఆటుపోటులను ఎదుర్కొంటున్న విద్యారంగానికి ఇది ఏమైనా పరిష్కారం చూపగలదా? అనే ఆలోచన ఉంది. విద్యాతాత్వికతను పరిశీలిస్తే జాతీయ విద్యా విధానం 2020 అమలు ఎంత ప్రమాదకరమో తెలుస్తుంది. విద్యారంగా నిర్వహణను కేంద్రం తన చేతిలోకి తీసుకొని రాష్ట్రాల ప్రతిపత్తిని ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇవ్వడం, విభిన్న భాషలో సాంస్కృతులు సాంప్రదాయాలు, భౌగోళిక, భిన్నత్వాలు కలిగిన భారతదేశంలో ఒకే కరికులం లేకుండా అసమానంగా విద్యను అందిస్తూ.. ఒకే పరీక్ష ఒకటే విధానం అనడం హాస్యాస్పదమవుతుంది, ఆధిపత్యం అవుతుంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం 10 ఏండ్లకు పైబడి విద్యారంగం పూర్తిగా విధ్వంసానికి గురైంది .విద్యారంగాన్ని పాలకవర్గాలు పూర్తిగా విస్మరించినవి. 2024లో ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన పాలక పార్టీ సైతం గత ప్రభుత్వాల బాటలోనే విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. విద్యారంగంలో సమూలంగా మార్పులు తెస్తామని ప్రకటిస్తున్న మాటలకు ఆచరణకు పొంతన లేకుండా పోయింది. విద్యా కమిషన్ సిఫారసు ద్వారా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఒకవైపు, ముఖ్యమంత్రి సొంత ఆలోచన అంటూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్కూల్ యూనివర్సిటీలో మరొకవైపు వీటికి ఏ సంబంధం ఉన్నట్లో ,లేనట్లో తెలియని ఉన్నత స్థాయి హైపవర్ కమిటీ ఏర్పాటు అంటూ తెలంగాణ సమాజానికి దూరంగా ప్రజలకు కానిదిగా విద్యారంగాన్ని గందరగోళపరుస్తున్నారు. ఈనాటికే ఉన్న ప్రభుత్వ బడుల అస్తిత్వం వాటి నిర్వహణ సాఫల్యతలను బలోపేతం చేయడం నాణ్యమైన సమానమైన విద్యను అందరికీ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు కనబడుటలేదు అని పేర్కొన్నారు. సామ్రాజ్య వాద గుప్త పెట్టుబడిదారీ వ్యక్తులు శక్తులు దేశాల సంయుక్తంగా స్వతంత్రదేశాలలో నరమేధం సృష్టిస్తూ ఆయా దేశాల సహజ వనరులను సంపదలను కొల్లగొట్టుకుంటూ అమానుష యుద్ధాలు జరుపుతున్నారు. మానవ మర్యాదలు మరిచి యుద్ధ ప్రాంతాల్లో శవాల కుప్పలు చేస్తున్నారు. పాఠశాలలు ఆసుపత్రులలో వదలక మిస్సయిళ్ళ వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల ఇరాన్లో బాలికల పాఠశాలపై బాంబులు వేసి 166 మంది పిల్లలను హతమార్చడం దానికి పరాకాష్ట ప్రపంచ దేశాలన్నీ ఈ యుద్ధ నేపథ్యంలో తీవ్రమైన ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో టిపిటిఎఫ్ ఏప్రిల్ 30న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు పై విషయాలపై సమగ్ర అవగాహన కోసం చైతన్యం కోసం విద్యా సదస్సు నిర్వహిస్తున్నది విద్యారంగ మేధావులు ప్రొఫెసర్లు హాజరై చర్చ చేయనున్నారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు, యువజనలు, సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్ సీరోల్ మండల అధ్యక్షులు అక్కినపల్లి బాబురావు, సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, సంఘ సీనియర్ బాధ్యులు డి. వెంకన్న, దైద వెంకటేశ్వర్లు, విజయ్ రాజ్, బత్తిని శ్రీనివాస్, రహీముద్దీన్, బాలాజీ, లక్ష్మణరావు, మాధవ రావు, చెన్నూరు శ్రీనివాస్,వెంకటరాజు, రవికుమార్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికి, దేశానికి ఏప్రిల్ 17 బ్లాక్ డే ...

**- ప్రజలకు మేలు చేసే బిల్లులను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజం...**

**- బిల్లును వ్యతిరేకించి మహిళలు చట్టసభల్లోకి రాకుండా కాంగ్రెస్ అడ్డుకుంది. అవమానించింది.**

**- ఇండియా కూటమి, కాంగ్రెస్‌లు కలిసి బిల్లును ఓడించాయి.. మహిళలను ఓడించాయి: బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి....**







**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్18(పీసీడబ్ల్యూ న్యూస్):**మహిళా లకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని, ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున బిజెపి శ్రేణులు నల్ల జెండా లతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు.. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఏప్పుడు కూడా సహకరించిన పాపన పోలేదన్నారు. కాంగ్రెస్ మొదటినుంచి మహిళా వ్యతిరేకే అన్నారు. విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గతమైందన్నారు. నారీశక్తికిపెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యులు చేయాలన్న ప్రధాని మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి మహిళా వ్యతిరేకత వైఖరిని బహిర్గతం చేసుకున్నయన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను బాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. చారిత్రక బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండియా కూటమి లు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికీ క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని , అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరూ గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. తులం బంగారం, ప్రతినెల 2500, కళాశాల విద్యార్థినిలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని ఘాటుగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి కందుకల సర్పంచ్ ముప్పుమహేష్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావులవేణు జిల్లాకార్యవర్గసభ్యులు గంగిశెట్టిప్రభాకర్ పట్టణ కౌన్సిలర్లు పంజాలమనోజ్ కొండప్రశాంతిమురళి కొలుగూరి సుమలతసుమన్ తూర్పాటి లక్ష్మీదుర్గ పైళ్లవెంకట్రెడ్డి గంగిశెట్టిరాజు యాంసానిశశిధర్ కందుగుల సర్పంచ్ ముప్పుమహేష్, రావుల పున్నంచందర్, ధర్మరాజు పల్లి ఉపసర్పంచ్ ఆవుల రాజ్ కుమార్, నరాల రాజశేఖర్ తిప్పబతిని రాజు యాళ్ల సంజీవరెడ్డి సబ్బని రమేష్ గంటసంపత్ కొల్లిపాకశ్రీనివాస్ కొలిపాక వెంకటేష్ కొలుగూరిఅనిల్ ఎర్రశ్రీధర్ కుతాడి కుమారస్వామి గోవిందుల భాస్కర్ గోట్టే రవీందర్ సబ్బనిమాధవి కుసుమసమ్మయ్య మొలుగూరిఅపర్ణ నగేష్ బెజ్జంకి రాజేందర్ మొలుగూరిరాజు క్యాసవెంకటేష్ నీలంరవీందర్ పురాణంశ్రీనివాస్ బండారు లావణ్య, బైరెడ్డి సంపత్ రెడ్డి ,పోచంపల్లి సహదేవ్, గాజే ఓదెలు, మెడవేని కుమార్,అనిల్, రఘుపతిరెడ్డి,కిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో బిజెపి శ్రేణుల నిరసన...** మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యవహరించిన తీరును నిరసిస్తూ కరీంనగర్ బీజేపీ శ్రేణులు తెలంగాణ చౌకలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఈ సందర్భంగానినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ కుమార్ పార్లమెంటులో కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా బిల్లును వ్యతిరేకించిన విధానంపై మండిపడ్డారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామంటే హర్షించాల్సిన ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి బిల్లును అడ్డుకొని వీగిపోయేలా చేయడం సరికాదన్నారు. మహిళల పట్ల కాంగ్రెస్, ఇండియా కూటమికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ బిల్లు అంశంతో తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళ లోకానికి తీవ్ర అన్యాయం చేశాయన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించి కాంగ్రెస్, ఇండియా కూటమి చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని విమర్శించారు. మహిళలను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ కే చెల్లిందని ఈ సందర్భంగా వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మండిపడ్డారు. తప్పకుండా శిక్ష అనుభవిస్తాయని, మహిళలకు ఆ పార్టీలు సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు మహిళా బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని, పైగా సంబరాలు చేసుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు.

# శభాష్....డిసిహెచ్‌ఎస్ డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్

**- మానవీయతతో సామాజిక సేవలు హర్షనీయం**

**- విధి నిర్వహణ రవాణా తరుణంలో సైతం సామాజిక సేవ**

**- ప్రచార ఆర్భాటాలు కానే కావు... సహృదయంతో అనేక సేవలకు పలువురి ప్రశంసల జల్లు**










**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వైద్య ఆరోగ్యశాఖలో ఆయన ఒక ఉన్నత అధికారి... వైద్యుల పనితీరు, వైద్య ఆరోగ్య సేవలు రోగులకు అందుకున్న వైద్య సేవల తీరు... వారి విధులు తనిఖీల కోసం నిత్యం బిజీ బిజీ గా గడుపుతూ.... ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండ పాటిస్తూ...ఇటు ప్రజా ప్రతినిధులు... అటు జిల్లా బాస్ కలెక్టర్ చేత ప్రశంసలు సైతం పొందారు. ఏ ఉన్నత అధికారి అయిన నిర్దేశించిన, సూచన, ఆదేశించిన అంశాన్ని త్వరగా లక్ష్యసాధన దిశగా పూర్తిచేయాలని తలచి వెళుతూ ఉంటారు... కానీ... ఈ వైద్య ఉన్నతాధికారి మాత్రం ఆ లక్ష సాధనను సాధించుకుంటూనే మార్గమధ్యంలో అనాధ, అభాగ్యులు కానీ ప్రమాదవశాత్తు గుండెపోటు రక్తపోటు, ఫిట్స్ లాంటివి అనుకోని ఘటనలతో ఆ వ్యక్తులు ఈ వైద్య ఉన్నత అధికారికి తారస పడితే వెంటనే ఈ ఉన్నతాధికారి వాహనంకు షడన్ బ్రేక్ పడుతుంది.. స్వతహాగా వైద్యుడే కాబట్టి వెనువెంటనే ఆ మనిషినీ తన స్వహస్తాలతో తన ఒడిలో తీసుకొని బీపీ, షుగర్ లెవెల్స్ ను పరీక్షించి తక్షణమే తన వాహనంలో సమీపంలో గల ఆసుపత్రికి తరలించి అనేక మంది ప్రాణాలను నిలిపిన మహోన్నతుడు ఈ వైద్య ఉన్నత అధికారి.. ఇంతకు ఆ వైద్య ఉన్నత అధికారి ఎవరు..? అనే కదా మీ సందేహం... ఇంకెవరు అండి.. మన ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ కేశవాణి రాజశేఖర్ గౌడ్.ఖమ్మం జిల్లా కేంద్రంలోని నరసింహస్వామి ఆలయం సమీపంలో, శనివారం ఉదయం గుర్తు తెలియని ఒక వ్యక్తి అకస్మాత్తుగా మూర్ఛల కారణంగా కుప్ప కూలిపోయిన దృశ్యం డిసి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ కంట పడింది.. డిసిహెచ్ఎస్ డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ వెంటనే స్పందించి, ఆ వ్యక్తి రక్తపోటును పరీక్షించారు. ఆయన సమయ స్ఫూర్తితో ఆవ్యక్తిని తన సొంత వాహనంలో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, విధుల్లో ఉన్న వైద్యులచే రోగికి తగిన మెరుగైన వైద్య సంరక్షణ అందేలా చూశారు."అరైవ్.. అలైవ్..." రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విలువైన సూచనలు, మార్గదర్శకత్వం నుండి స్ఫూర్తి పొంది ఈ మానవతా సహాయక చర్యలు చేపట్టారు.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సమన్వయ అధికా రి డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మానవీయతకు సర్వత్ర హర్షాతి రేఖాలు వెళు ్వెత్తుతున్నాయి.. సామాజిక సేవా సందర్భాన్ని చూసిన ప్రజలు శభాష్ డాక్టర్ అంటూ అభినందనలు తెలుపుతున్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

**• రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**






**మహబూబాబాద్ ఏప్రిల్ 18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం, హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాల్లో, విద్యాలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాల్లో మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడి బాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్నీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాల్లో, వసతి గృహాల్లో వంట గది, పారిశుద్ధ్యం, మరమ్మతు పనులు చేపట్టాలని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైబల్ వెల్ఫేర్ సంచాలకులు దేశీరాం ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం పోరాడినవారిని అడ్డుకోవడం సిగ్గుచేటు

**• రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య • హామీలు నెరవేర్చాలంటూ సెక్రటేరియట్ ముట్టడి • అరెస్టులపై తీవ్ర ఆగ్రహం**




**ఖమ్మం, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేసిన ఉద్యమకారులను సెక్రటేరియట్ లోకి వెళ్లనీయకుండా అడ్డుకోవడం అన్యాయం మాత్రమే కాకుండా బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వందలాది ఉద్యమకారులు హైదరాబాద్‌కు తరలి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడికి పూనుకున్నారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు బయలుదేరారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దురదృష్టకరమని అన్నారు. "రాష్ట్రం కోసం పోరాడిన వారినే రాష్ట్ర కేంద్రంలోకి అడుగు పెట్టనీయకపోవడం నిజంగా సిగ్గుచేటు" అని తీవ్రంగా మండిపడ్డారు. హైకోర్టు ఇచ్చిన గడువు ఈ నెల 23తో ముగుస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్య ధోరణి కొనసాగితే ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయని హెచ్చరించారు. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు స్పష్టంగా వినిపించాయన్నారు. ప్రతి ఉద్యమకారుడిని అధికారికంగా గుర్తించి ఐడెంటిటీ కార్డులు ఇవ్వడం, ప్రతి నెల కనీసం రూ.25,000 పెన్షన్ అందించడం, 250 గజాల నివాస స్థలం కేటాయించడం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం, హైదరాబాద్‌లో తెలంగాణ ఉద్యమకారుల భవన్ కోసం భూమి, నిధులు కేటాయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. "ఇది కేవలం డిమాండ్ కాదుడ మా త్యాగాలకు గుర్తింపు కోరే పోరాటం" అని నాయకులు భావోద్వేగంతో తెలిపారు. ఉద్యమకాలంలో ఎదుర్కొన్న కష్టాలు, త్యాగాలు గుర్తు చేసుకుంటూ, ఇప్పటికీ అదే నిబద్ధతతో హక్కులకోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ సాధన కోసం చేసిన త్యాగాలు వృథా కావొద్దని, ఆ ఆశయాలను నిలబెట్టే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉద్యమకారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చల పద్మాచారి, పగడాల నరేందర్, లింగానబోయిన సతీష్, బత్తిన మధు గౌడ్, నెలవెల్లి వెంకటేశ్వరావు, భుక్య శ్రీనివాస్ నాయక్, కొండ్రు రజనీకాంత్, అజ్మీరా వీరన్న, బానోతు రాంబాబు, గొట్టిపర్తి శ్రీనివాస్, మోత్కురి వెంకటాచారి, అశోక్ సింగ్, గాజుల రవి, ఎస్.కే. యాకూబ్, గాలి రాము, ఇనుప శీను, కొట్టే ఉపేందర్, ఇనుప సుందర్రావు, పసుపులేటి శ్రీనివాస్, రాజు, బాబురావు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ గ్రహణం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు శీలం పాపారావు, రుద్ర ప్రదీప్**
**- ఖమ్మంలో బిజెపి నిరసన జ్వాల**
**- రేవంత్ సర్కారుపై విరుచుకుపడ్డ బీజేపీ శ్రేణులు**





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ గ్రహణం పట్టిందని బీజేపీ రాష్ట్ర నాయకులు శీలం పాపారావు, రుద్ర ప్రదీప్ విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో కాంగ్రెస్ 'ఇండి' కూటమి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటాయి. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పరిసరాలలో బీజేపీ మహిళా నాయకులు, కార్యకర్తల భారీ ధర్నాతో హోరెత్తించారు. దేశవ్యాప్తంగా 72 కోట్ల మంది మహిళల ఆకాంక్షలను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలకు వ్యతిరేకంగా మహిళాలోకం ఉగ్రరూపం దాల్చింది. నిరసనకారులు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు శీలం పాపారావు, రుద్ర ప్రదీప్ లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తన పుట్టుక నుండే మహిళా వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని మండిపడ్డారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత సాహసోపేతంగా, చిత్తశుద్ధితో తీసుకువస్తే, దానిని అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ చారిత్రక ద్రోహానికి పాల్పడిందని ధ్వజమెత్తారు. కేవలం తమ కుటుంబాల స్వార్థం కోసం, రాజకీయ ఉనికి కోసం మహిళల హక్కులను బలిపెడుతున్న డూప్లికేట్ గాంధీలు, స్టాలిన్, అఖిలేష్ వంటి నేతలకు మహిళా శక్తి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. సామాన్య మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టడం ఇష్టం లేని పితృస్వామ్య పోకడలను కాంగ్రెస్ కూటమి వీడకపోతే, రాబోయే రోజుల్లో ఆ పార్టీని మహిళా లోకమే బొంద పెట్టడం ఖాయమని వారు గంభీరంగా వ్యాఖ్యానించారు. మరోవైపు, ఢిల్లీ వేదికగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఈ నిరసనలకు మరింత బలాన్ని చేకూర్చాయి. రాజ్యాంగంలోని 131వ సవరణ బిల్లును అడ్డుకోవడం ద్వారా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాంగ్రెస్ పణంగా పెట్టిందని సంజయ్ విమర్శించారు. 2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది గొంతు నొక్కే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ఈ వ్యూహాన్ని అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, నెలకు రూ.2500 భృతి, తులం బంగారం, స్కూటీలు అంటూ ఆశ చూపి ఇప్పుడు మొండి చేయి చూపడం దారుణమని నేతలు మండిపడ్డారు. ముఖ్యమంత్రి నివాస ముట్టడికి పిలుపునిచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపురాజు రామచంద్రరావును అక్రమంగా గృహనిర్బంధం చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అభివర్ణించారు. ఖమ్మం ధర్నా కార్యక్రమంలో మహిళా నాయకులు మంద సరస్వతి, దార్ల మల్లేశ్వరి, పమ్మీ అనిత, అత్తి విజయ రెడ్డి, తదితరులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే ఏ ప్రభుత్వమైనా కుప్పకూలక తప్పదని స్పష్టం చేశారు. లాఠీలు, పోలీసుల పహారా మా సంకల్పాన్ని అడ్డుకోలేవని, హక్కుల సాధన కోసం సాగే ఈ పోరాటం ప్రతి గడపకూ చేరుతుందని వారు ప్రకటించారు. అంతిమంగా రాహుల్ గాంధీ చిత్రపటాలను, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనంచేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. కొనతం లక్ష్మీనారాయణ, బోయినపల్లి చంద్రశేఖర్, శాసనాల సాయిరాం, పాలెపు రాము, వాకధాని రామకృష్ణ, ధనియాకుల వెంకటనారాయణ ఇతరులు పాల్గొన్నారు.

# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్న బేతంచర్ల సీఐ

**- అనుమానితులు, నేర చరిత్ర గలవారు, రౌడీ షీటర్ల ఇళ్లలో సోదాలు**
**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరిక**
**- పోలీస్ వారి సహాయం కొరకు 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు**



**బేతంచెర్ల ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంతరణ, శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నియంతరణ లక్ష్యంగా మరియు ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు ఆపరేషన్ వజ్రపహార లో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గారి ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో పాణ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుగాలిమెట్ట గ్రామం మరియు కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని కంపమల్ల గ్రామం నందు మరియు బేతంచెర్ల టౌన్ నందు మరియు పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగూడూరు గ్రామం నందు ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు వారి సిబ్బంది శనివారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్ లకు జరిమాన విధించడం తోపాటు అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. నేరాలను ముందస్తుగా అరికట్టి గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై నిఘా కొరకు, ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మరియు ప్రతి చోట పోలీసుల నిఘా ఉంటుందని సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని, మరియు నిషేధిత వస్తువుల రవాణా మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, రౌడీ షీటర్లు,మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

# ప్రజాసేవకు ప్రతీకగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించాలి

**సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఆనందం పంచుకుందాం**
**ఖమ్మం జిల్లా టిడిపి శ్రేణులకు కేతినేని హరీష్ చంద్ర పిలుపు**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 20న ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు ప్రారంభించాయి. ఈ మేరకు టిడిపి నాయకుడు కేతినేని హరీష్ చంద్ర పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీష్ చంద్ర మాట్లాడుతూ... జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు భారీ కేక్ కటింగ్ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేయడం, కార్యాలయం సమీపంలోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికీ సంతోషాన్ని పంచడం లక్ష్యమని పేర్కొన్నారు. "చంద్రబాబు జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, సేవా దినంగా జరుపుకోవాలన్నారు. పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు, వృద్ధులకు సహాయం అందించడం ద్వారా నిజమైన శుభాకాంక్షలు తెలియజేయాలి" అని హరీష్ చంద్ర అన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవులు కాదు, ప్రజల పట్ల బాధ్యత అని చంద్రబాబు జీవితం మనకు నేర్పిందని చెప్పారు. ఆయన అభివృద్ధి దృష్టి, సేవా స్ఫూర్తి ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో టిడిపి శ్రేణులు సమిష్టిగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత విశిష్టంగా నిలపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, బాధాకరం అన్నారు. రేవంత్ రెడ్డి టిడిపి కార్యకర్తల బలంతోనే గద్దెనెక్కారని దానికి కారణం చంద్రబాబుపై కేటీఆర్ నోటి దురుసు మాటలే అన్నారు. మీరు అలానే మాట్లాడితే మీకు అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు. నాయకుల మధ్య పరస్పర గౌరవం అవసరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలు సద్విమర్శలుగా ఉండాలని సూచించారు. చుండూరు రాజరాజేశ్వరి, పెనుగొండ ఉపేందర్, చింతనిప్పు నాగేశ్వరరావు, కర్నాటి సీతారాములు, చల్లగుండ్ల రమేష్, తాళ్లూరు నారాయణ, పరిటాల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.